ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

సోమవారం 22 జూన్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ఈవో రమాదేవిపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

## కులంపేరుతోఅవమానించారంటూమోచీసంఘం అధ్యక్షుడుజాతీయ ఎస్సీ కమిషన్‌కు ముత్యం వినతి



వేములవాడ,జూన్,21:ప్రజాజ్యోతి. వేములవా డశ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమాదేవి సహా పలువురు ఆలయ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ  చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మోచీ సంఘం



- కాలిన వాసనతో అప్రమత్తమైన డ్రైవర్
- భారీ ప్రమాదం నుంచి ప్రయాణికుల రక్షణ
- భద్రతా ప్రమాణాలపై చర్చ
- కరీంనగర్‌లో ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సు దగ్ధం

# ఎలక్ట్రిక్ బస్సులు సురక్షితమేనా?

కరీంనగర్ క్రైం,జూన్ 21,ప్రజాజ్యోతి: కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన ఘటన ఆదివారం ఉదయం తిమ్మాపూర్ మండలం అలుగునూరు వద్ద చోటుచే సుకుంది.అయితే డ్రైవర్ అప్రమత్తతతో వ్యవహరించడంతో బస్సులో ఉన్న సుమారు 41 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. కరీంనగర్ 2 డిపోకు చెందిన ఎలక్ట్రానిక్ బస్సు ఆదివారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో కరీంనగర్ బస్టాండ్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఎలక్ట్రిక్ బస్సు అలుగునూరు సమీపానికి చేరుకున్న సమయంలో ప్రయాణికులకు కాలిన వాసన రావడం ప్రారంభమైంది.దీనిని గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డు పక్కకు నిలిపి, ప్రయాణికులందరినీ అత్యవసరంగా కిందకు దించాడ ు.ప్రయా ణికులు 9లో..

# భారీ భద్రత నడుమ నీట్ పరీక్షలు పూర్తి

- 7 కేంద్రాల్లో సజావుగా నీట్ పరీక్షలు
- పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



కరీంనగర్ క్రైం,జూన్ 21,ప్రజాజ్యోతి: భారీ భద్రత నడుమ నీట్ పరీక్షలు 7 పరీక్ష కేంద్రాల్లో పూర్తి  అయినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ కరీంనగర్ పోలీసు కమిషనరేట్ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు నగరంలోని 7 పరీక్షా కేంద్రాల్లో సుమారు 3 వేల మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సెక్షన్ 163 బీఎన్ఎస్‌ఎస్‌ను అమలు చేసినట్లు  తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలను మోహరించి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన ్నారు,కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం పహారా నిర్వహిస్తూ పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే విద్యార్థులను రెండు అంచెల్లో తనిఖీ చేశామని.మొదట స్థానిక పోలీసులు అనంతరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)

# అంతర్గత శక్తిని మేల్కొల్పే అమూల్య సాధనం యోగ:జిల్లా ఎస్పీ

- అంతర్గత శక్తిని మేల్కొల్పి మానవ చైతన్యాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్లే  సాధనం యోగ అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే




# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- 12 మంది అరెస్ట్.. రూ. 37 వేల నగదు,
- 12 మొబైల్ ఫోన్లు స్వాధీనం



# యోగా జీవన విధానం.. జీవన శైలి వ్యాధులకు పరిష్కారం

**-ప్రపంచ శ్రేయస్సుకు యోగాను అనుసంధానం చేసిన ఘనత ప్రధాని మోదీదే:కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**





**కరీంనగర్ బ్యూరో,జూన్ 21 (ప్రజాజ్యోతి):** భారతదేశాన్ని ప్రపంచం "యోగ భూమి"గా గుర్తించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నేటి ప్రపంచం ఒత్తిడి, ఆందోళన, జీవన శైలి వ్యాధులతో సతమతమవుతోందని, వాటికి సహజమైన మరియు సమర్థవంతమైన పరిష్కారం యోగానేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన యోగా కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శరీరం, మనస్సు, ఆత్మలను ఏకం చేసే జీవన విధానమని తెలిపారు. శరీరం, మనస్సు, ఆలోచనలు, ఆత్మ మధ్య సమన్వయం సాధించడమే యోగా ప్రధాన లక్ష్యమని చెప్పారు. భారతీయ ఋషులు వేల సంవత్సరాల క్రితమే యోగాను ప్రపంచానికి అందించారని, అది భారతీయ సంస్కృతి అందించిన అమూల్యమైన కానుక అని పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు సాంకేతికత, ఆర్థికాభివృద్ధికి గుర్తింపు పొందినా, భారతదేశం మాత్రం యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్, జీవన శైలి వ్యాధులకు యోగా సహజ పరిష్కారంగా నిలుస్తోందని చెప్పారు. యోగా కోసం ఖరీదైన పరికరాలు లేదా పెట్టుబడులు అవసరం లేదని, కేవలం సంకల్పం ఉంటే సరిపోతుందని అన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయిస్తే శరీరం దృఢంగా ఉండటంతో పాటు మనస్సు ప్రశాంతంగా మారుతుందని, ఆలోచనా శక్తి, పనితీరు మెరుగుపడతాయని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. కరోనా మహమ్మారి సమయంలో యోగా, ప్రాణాయామం ప్రాముఖ్యతను ప్రపంచం గుర్తించిందని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో యోగా ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారిందన్నారు. 2014లో ఐక్యరాజ్యసమితి వేదికగా మోదీ చేసిన ప్రతిపాదనకు 177 దేశాలు మద్దతు తెలపడంతో జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించారని చెప్పారు. ప్రస్తుతం 190కు పైగా దేశాల్లో కోట్లాది మంది యోగా చేస్తున్నారని తెలిపారు. యోగ చేస్తే రోగం దూరం" అనే సందేశాన్ని ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా దోహదపడుతుందని బండి సంజయ్ అన్నారు. అనంతరం నేడు నిర్వహిస్తున్న నీట్ రీ-ఎగ్జామ్‌కు హాజరవుతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలకు ఎలాంటి అంతరాయం కలగకుండా యోగా కార్యక్రమాలను ఉదయాన్నే పూర్తి చేశామని, విద్యార్థుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు







**సుల్తానాబాద్, జూన్ 21 (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, యువత, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక యోగా సాధన చేపట్టారు. యోగా శిక్షకులు మురళీధర్, దేవరకొండ ప్రకాష్, కోడెం అజయ్ వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రయోజనాలను వివరించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని, ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నా రు. అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు యోగాను అలవాటు చేసుకుంటే ఏకాగ్రత పెరిగి విద్యారంగంలో మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అనంతరం సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించి ఆరోగ్య పరిరక్షణ, ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వాకర్స్ అసోసియేషన్ పదాధికారులు, సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ,జూన్,21:ప్రజాజ్యోతి.** విజయవాడలో కొలువై ఉన్న ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని ఆదివారం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, దర్శించుకున్నారు. వారితో పాటు వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు కూడా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారిపై కనక దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని అలాగే వేములవాడ పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, రైతంగం ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని తాము ప్రత్యేకంగా ప్రార్థించామని ఆయన పేర్కొన్నారు. దర్శనానంతరం ఆలయ అధికారులు మున్సిపల్ చైర్‌పర్సన్ పుల్కం రాజుకు, ప్రజాప్రతినిధులకు అమ్మవారి శేష వస్త్రంతో వారిని సత్కరించి, వేద ఆశీర్వచనాలతో పాటు స్వామివారి లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు ముస్తాబాద్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు



**ముస్తాబాద్, జూన్ 21( ప్రజా జ్యోతి ):** మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. కిరాణా షాపులు, పాన్ షాపులు, బస్టాండ్లు, హోస్టళ్లు, పాఠశాలలు, కళాశాలల్లో నార్కోటిక్ డ్రగ్స్‌కు సంబంధించిన ఆకస్మిక తనిఖీలు చేపట్టి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలతో పాటు కఠిన చర్యలు కూడా చేపడుతున్నామని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

## పదో తరగతిలో 556 మార్కులతో ప్రతిభ చాటిన కాసనగొట్టు నాగచైతన్యకు ప్రతిభ పురస్కార్ అవార్డు



**ముస్తాబాద్, జూన్ 21 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కాసనగొట్టు నాగచైతన్య పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 556 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవోపా ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కార్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా నాగచైతన్యను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివితే విజయాలు సాధించడం సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు సంతోష్, సంఘ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని నాగచైతన్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో అతను మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## 12వ అంతర్జాతీయ యోగా దినోత్సం




**గంభీరావుపేట జూన్ 21 ( ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీలో ఆదివారం రోజున నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ తో పాటు గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప ఆధ్యాత్మిక మరియు ఆరోగ్య సంపద అని పేర్కొన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవితంలో క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయని అన్నారు. , నేడు ప్రపంచ దేశాలన్నీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## తండాల్లో ఎక్సైజ్ దాడులు

### – ముగ్గురు పై కేసు నమోదు..... ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్...



. ఎల్లారెడ్డిపేట జూన్ 21 (ప్రజాజ్యోతి)ఎల్లారెడ్డిపేట మండల ంలోని రాజన్నపేట, కిట్టు నాయక్ తండ, గుండారంలలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు పిటిఎఫ్ ఎస్సై శైలజ ,సిరిసిల్ల ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ జరిపిన ఎక్సైజ్ దాడులు నిర్వహించారు. దాడుల్లో ముగ్గురు నిం దితులను గుర్తించి వారి వద్ద నుండి 12 లీటర్ల పానకం, 20 కిలోల బెల్లం ,మూడు కిలోల పట్టిక ,ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. 26 లీటర్ల వాసు ధ్వంసం చేసి ముగ్గురి పైన కేసు నమోదు చేసిన ట్లు ఎక్సైసిఐ శ్రీనివాసు తెలిపారు. సారాయి తయారీకి సంబంధించి ఎలాంటి ముడి పదార్థాలు కలిగిన ఉన్నా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చారిత్రక కట్టడానికి పూర్వ వైభవం



**తిమ్మాపూర్ జూన్ 21 ( ప్రజాజ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ఉన్న చారిత్రక బురుజులను కాపాడుకోవడం, వాటిని భావితరాలకు పరిచయం చేయడం కోసం బురుజు వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ చారిత్రాత్మక కట్టడాల అభివృద్ధి, సంరక్షణలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, గ్రామ ప్రముఖులందరూ సహకరించి, భవిష్యత్తు తరాలకు మన చారిత్రాత్మక కట్టడాలు, సంస్కృతి, సాంప్రదాయాలను పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించాలని గ్రామ పాలకవర్గ సభ్యులందరూ సహకరించాలని అభిప్రాయపడ్డారు స్వాతంత్ర్య, గణతంత్ర్య, తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఆగస్టు 15న, గణతంత్ర దినోత్సవం జనవరి 26న, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న నిర్వహించాలని నిర్ణయించారు. భవిష్యత్తులో గ్రామంలో నిర్వహించే సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణలో వైభవకరమైన వాతావరణంలో గ్రామ వైభవాన్ని చాటే విషయంలో ఆ బురుజు ప్రాంతం మొత్తం వినియోగంలోకి వస్తుంది. దీంతో ఇది మన్నెంపల్లి గ్రామానికి మాత్రమే కాకుండా కరీంనగర్ జిల్లాకు కూడా ఖ్యాతిని తెచ్చిపెడుతుంది. కాబట్టి, దీని అభివృద్ధికి గ్రామ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, జిల్లాలోని ప్రముఖ నాయకులు సహకరించి, కీలక భాగస్వాములుగా మారాలని ప్రజలందరినీ ఆహ్వానిస్తున్నాం. చారిత్రాత్మ క కట్టడాలను, మన జాతి సంపదను కాపాడటమే లక్ష్యంగా మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ ముందుకు సాగుతున్న విషయాన్ని గ్రామ ప్రజలందరూ అభినందించారు.

# ఇన్స్పైర్ మనక్ జాతీయ మెంటరింగ్ శిబిరానికి పారమిత విద్యార్థులకు ఆహ్వానం



**కరీంనగర్ టౌన్,జూన్ 21(ప్రజాజ్యోతి )** కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థులు ఎం. చెగువేరా, కె. వికాస్‌లు ఇన్స్పైర్ మనక్ జాతీయ మెంటరింగ్ శిబిరంలో పాల్గొనే అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ హనుమంతరావు తెలిపారు. జూన్ 22 నుంచి 24 వరకు వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో ఈ శిబిరం నిర్వహించనున్నారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని జాతీయ ఆవిష్కరణల సంస్థ, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ), ఎన్ఐటీ వరంగల్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయ ఆవిష్కరణల ఆధారంగా ఎంపికైన 30 మంది విద్యార్థుల్లో చెగువేరా, వికాస్‌లు చోటు సంపాదించడం విశేషం. గత సంవత్సరం నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో తమ వినూత్న ప్రాజెక్టులతో ప్రతిభ చాటిన వీరు, మార్గదర్శకుడు లలిత్ మోహన్ సాహు పర్యవేక్షణలో రూపొందించిన ఆవిష్కరణల ద్వారా కరీంనగర్ జిల్లా నుంచి ఇన్స్పైర్ మనక్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఎం. చెగువేరా రూపొందించిన “సౌరశక్తితో పనిచేసే ధాన్యపు వేర్పాటు యంత్రం”, కె. వికాస్ రూపొందించిన “బహుళ ప్రయోజన స్టడీ డెస్క్” ప్రాజెక్టులు ఎంపిక కమిటీని ఆకట్టుకున్నాయి. ఈ మెంటరింగ్ శిబిరంలో పాల్గొనే విద్యార్థులు దేశంలోని ప్రముఖ శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు, పరిశోధకులతో ప్రత్యక్షంగా సంభాషించే అవకాశాన్ని పొందనున్నారు. అలాగే ఈ ఏడాది చివర్లో జరగనున్న జాతీయ స్థాయి ప్రదర్శన, ప్రాజెక్ట్ పోటీల కోసం తమ ఆవిష్కరణలను మరింత మెరుగుపరుచుకునేందుకు నిపుణుల మార్గదర్శకత్వం పొందనునారు. జాతీయ మెంటరింగ్ శిబిరానికి ఎంపికైన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్‌రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్, హనమంతరావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకే కాక జిల్లా, రాష్ట్రానికి కూడా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ట్రాఫిక్ మధ్య చిక్కుకున్న నీట్ విద్యార్థి

### – సమయానికి పరీక్ష కేంద్రానికి చేర్చిన ట్రాఫిక్ కానిస్టేబుల్

**కరీంనగర్ క్రైం,జూన్ 21,ప్రజాజ్యోతి:** ఆదివారం నీట్–2026 పరీక్షకు హాజరయ్యేందుకు వచ్చిన ఓ విద్యార్థి పరీక్ష కేంద్రానికి ఆలస్యమవుతున్న సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ కుమార్ చూపిన చొరవ ప్రశంసలు అందుకుంటోంది. పరీక్ష సమయం సమీపిస్తున్న వేళ విద్యార్థి ఆందోళనను గమనించిన కానిస్టేబుల్ కుమార్ వెంటనే స్పందించి ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రిస్తూ సమయానికి పరీక్ష కేంద్రానికి చేర్చి విద్యార్థికి మార్గం సుగమం చేశారు. దీంతో విద్యార్థి సకాలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్ష కేంద్రానికి చేరుకుని పరీక్షకు హాజరయ్యింది. కుమార్ చూపిన అప్రమత్తత,విధి నిర్వహణలో నిబద్ధత,మానవతా దృక్పథాన్ని విద్యార్థి కుటుంబ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా కరీంనగర్ సీపీ గౌస్ ఆలం కానిస్టేబుల్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ విధి నిర్వహణతో పాటు ప్రజలకు అవసరమైన సమయంలో సహాయం చేయడం పోలీసుల సేవా స్ఫూర్తికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచుతాయని ఆయన అన్నారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ కుమార్ సేవలను పలువురు నగర ప్రజలు కూడా ప్రశంసించారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవం.



కొనరావుపేట, జూన్.21(ప్రజాజ్యోతి) యోగా, శారీరక ,మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానం అని చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రవీందర్, అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని కోనరావుపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలంలోని మరిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రవీందర్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు అదేవిధంగా ప్రస్తుత కాలంలో సమాజ శ్రేయస్సుకు భంగం కలిగించే అంశంలలో మొదటిదైన డ్రగ్స్ వినియోగం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆటలు వ్యాయామం వంటి వాటిపై దృష్టి పెట్టి ఆరోగ్యకరమైన జీవనం కొనసాగిస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు.

# యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి

**– అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**– సిరిసిల్లలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**




రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -21 (ప్రజాజ్యోతి) యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగా అనే అంశంతో నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. యోగా సాధనతో శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అనంతరం యోగా శిక్షకులు సూర్య నమస్కారాలు, శ్వాస వ్యాయామాలు, విశ్రాంతి సాధన ప్రక్రియలను అభ్యసింపజేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డిప్యూటీ డీఎం హెచ్ ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శారద, ఆయుష్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా బోయిని మహదేవ్ ఎన్నిక



ఎల్లారెడ్డిపేట జూన్ 21 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డి పేట మండలంలో లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా గొల్లపల్లి గ్రామానికి చెందిన బోయిని మహదేవుని ఎన్నుకున్నట్లు ఉపాధ్యక్షుడిగా నాయిని భాస్కర్ రెడ్డి ట్రెజరర్ గా శ్రీకాంత్ రెడ్డి లైన్స్ క్లబ్ భవనంలో 16వ క్లబ్ ఇన్సులేషన్ ప్రమాణస్వీకారం ఇన్సులేషన్ సీనియర్ ఆఫీసర్ శివప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ఆరోగ్య పరమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని సామాజిక సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో జనాల్లోకి తీసుకెళ్తానని అన్నారు

# ఎలక్ట్రిక్ బస్సుల వినియోగంపై ప్రభుత్వం పునరాలోచించాలి

**– సీపీఐజిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

కరీంనగర్ కలెక్టరేట్,జూన్ 21 (ప్రజాజ్యోతి ) టీఎస్ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగంపై ప్రభుత్వం పునరాలోచించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో ఇటీవల ఎలక్ట్రిక్ బస్సు షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన ఘటన నేపథ్యంలో బస్సుల భద్రతపై పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించిన తర్వాతే వాటిని అనుమతించాలని కోరారు. కరీంనగర్–-హైదరాబాద్ మార్గంలో నడుస్తున్న ఎలక్ట్రిక్ బస్సులు తరచూ మధ్యలో ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల ఎల్ఎండీ సమీపంలో బస్సులో పొగలు రావడాన్ని డ్రైవర్ గుర్తించి వాహనాన్ని నిలిపివేయడంతో 41 మంది ప్రయాణికులు ప్రమాదం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల్లో తగిన ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకపోవడం ఆందోళనకరమని, భద్రతా చర్యలు పూర్తిగా అమలు చేసేవరకు ప్రయాణికుల రవాణాకు ఈ బస్సులను




వినియోగించవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టీసీ సొంత బస్సులు కొనుగోలు చేయకుండా ప్రైవేట్ కంపెనీల బస్సులతో నడుపుతూ సంస్థను క్రమంగా ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు.

# 9వ సారి. డైరీ అధ్యక్షుడిగా చిట్టి వెంకటరాజి రెడ్డి



ఇల్లంతకుంట జూన్ 21(ప్రజాజ్యోతి) రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివారం రోజు నిర్వహించిన ఎనికలలో కరీంనగర్ డైరీ అధ్యక్షుడిగా చిట్టి వెంకట రాజిరెడ్డి 9వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుతూ సంస్థ అభివృద్ధికీకృషి చేస్తానని పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు నా ఎన్నికకు సహకరించి న డైరెక్టర్లకు పాల ఉత్పత్తి దారుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసూపర్వైజర్ వెంకట్ రాంరెడ్డి సతీష్ రెడ్డి సంస్థ కార్యదర్శి వెల్ముల మల్లారెడ్డి పాల ఉత్పత్తి దారులు తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ జిల్లా వేమా నూతన కార్యవర్గం ఎన్నిక



కరీంనగర్ కలెక్టరేట్,జూన్ 21 (ప్రజాజ్యోతి ) విశ్వకర్మ (విశ్వబ్రాహ్మణ) ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (వేమా) కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక గణాంక భవన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా కట్టా రవీంద్ర చారి, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి దివాకర్, కోశాధికారిగా (ట్రెజరర్) వెలిచాల వెంకటస్వామి ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా గద్దె జగదీశ్వరాచారి, సలహాదారులుగా కదార్ల రవీందర్, బూరుగుపల్లి రవీందర్ తదితరులను ఎంపిక చేశారు. నూతన కార్యవర్గం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడగా, ఎన్నికల అధికారిగా కోహెడ చంద్రమౌళి, పరిశీలకులుగా కందుకూరి దయానంద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పదాధికారులు సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక ఐక్యత కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సంఘ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# లయన్స్ డిస్టిక్ 320జి ఆధ్వర్యంలో యోగాడే



కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 21 (ప్రజాజ్యోతి ) ప్రపంచ యోగ దే సందర్భంగా లైన్స్ క్లబ్ 320జి ఆధ్వర్యంలో సెయింట్ జాన్స్ పాఠశాల క్రీడా మైదానంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ రాజరాజేశ్వరి యోగా గురువు రాళ్ల బండి శంకర్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా విన్యాసాలు ఆదివారం అత్యంత అద్భుతంగా నిర్వహించారు,నగరంలోని అన్ని లైన్స్ క్లబ్ ల నుండి సభ్యులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట320జి గవర్నర్ సింహరాజు కోదండరాం, కార్యక్రమ కన్వీనర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, బండ కిషన్ రెడ్డి, రమేష్గజ శంకర్, శశికళ రెడ్డి, సంపతి కుమారి, బాలకిషన్ రావు, మల్లారెడ్డి, యోగ అభ్యాసకులు పాల్గొన్నారు, యోగా డేలో పాల్గొన్న సభ్యులకు ఆర్ ఎస్ పి రెడ్డి బహుమతులు అందజేశారు

## ఆరోగ్యకరమైన జీవితానికి యోగానే మార్గం

**- యోగా ఇన్స్ట్రక్టర్: కవిత**



శంకరపట్నం:జూన్ 21 (ప్రజా జ్యోతి) శరీరంలోని ప్రతిభాగాన్ని చురుకుగా ఉంచడమే కాకుండా మనస్సును కూడా ప్రశాంతంగా ఉంచే శక్తి యోగాకే ఉందని మొలంగూర్ యోగ ఇన్స్ట్రక్టర్ కవిత అన్నారు.ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మొలంగూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా యోగ ఇన్స్ట్రక్టర్ కవిత మాట్లాడుతూ,ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం ఎంతో ఆరోగ్యం పొందవచ్చునని అన్నారు.ప్రతి ఒక్కరూ ఉదయం సాయంత్రం వేళలో కొంత సమయాన్ని కేటాయించుకొని యోగ ఆసనాలు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూదరి రాజు,ఆయుర్వేదిక్ వైద్యురాలు జొన్నాల శ్రీదేవి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ పీఎంసీ పాఠశాలలో యోగా డే




ఎల్లారెడ్డిపేట జూన్ 21( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని పి ఎం సి ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ఉదయం జాతీయ యోగ డేను నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు యోగాసనాలను వేయించి పిల్లలకు ఆరోగ్యం మెలికల గురించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమా ప్రధానోపాధ్యాయులు ఎన్ కృష్ణారెడ్డి అక్బరుద్దీన్ పాల్గొన్నారు.

## సకల సౌకర్యాలు కలిగిన ఎస్సీ బాలుర వసతి గృహంలో చేరండి :వార్డెన్. సత్యనారాయణ.




కాల్వ శ్రీరాంపూర్ జూన్ 22 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ఎస్సీ బాలుర వసతి గృహంలో .విద్యార్థులు చేరాలని వసతి గృహ వార్డెన్. సత్యనారాయణ తెలిపారు. మొత్తం 65 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు. వసతి గృహంలో ఉంటూ స్థానికంగా ఉన్న పాఠశాలల్లో చదువుకోవచ్చు అని తెలిపారు. ఎస్సీ బీసీ విద్యార్థులు అర్హులు అని ఆయన వివరించారు .ఈ సదు అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.

# డివైఎస్ఓ ఆధ్వర్యంలో...ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



కరీంనగర్ టౌన్ జూన్ 21( ప్రజా జ్యోతి )ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా అని జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో డివైఎస్ఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత విలువైన ప్రాచీన వారసత్వమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానానికి ప్రతీకగా నిలిచిన యోగా నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది జీవితాల్లో భాగమైందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో యోగాకు లభిస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు.యోగాను దినచర్యలో భాగంగా చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత జీవనశైలి మార్పుల కారణంగా వెన్నునొప్పి, మెడనొప్పి, మోకాళ్ల నొప్పులు, రక్తపోటు, మధుమేహం వంటి అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి సమస్యలను నివారించడంలో యోగా, ప్రాణాయామం, ధ్యానం కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.యోగా సాధనకు ప్రత్యేక పరికరాలు, ఖరీదైన జిమ్‌లు లేదా పెద్ద ప్రదేశాలు అవసరం లేదని, ఇంట్లోనే కొద్దిపాటి స్థలంలో ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి యోగా చేయవచ్చని చెప్పారు. ముఖ్యంగా మహిళలు, కుటుంబ సభ్యులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.వయస్సుతో సంబంధం లేకుండా క్రమశిక్షణతో యోగా సాధన చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.విద్యార్థులకు యోగా, ప్రాణాయామం, ధ్యానం ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, అనులోమ-విలోమ, భ్రమరి వంటి ప్రాణాయామాలు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. కరోనా తర్వాత యోగాకు మరింత ప్రాచుర్యం లభించిందని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఆసనాలు ఆకట్టుకున్నాయి. అనంతరం రాష్ట్ర జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు టి.రమేష్ రెడ్డి, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కన్న కృష్ణ , గుంటి రామకృష్ణ, 'పెటా' అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, యోగా కోచ్ లు వి.కిష్టయ్య, మల్లికా , పి స్వరూప చారి కోటేశ్వరరావు ఆనంద కిషోర్ ప్రశాంత్ రాజమౌళి వీణ వాణిజిల్లా స్పోర్ట్స్ అథారిటీ కోచ్ లు వ్యాయామ ఉపాధ్యాయులు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ ఎమ్మార్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



కరీంనగర్ కార్పొరేషన్ , జూన్ 21(ప్రజా జ్యోతి ):-వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్‌లో భాగంగా, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ ఎమ్మార్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కరీంనగర్ భగత్ నగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో యోగా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఉదయం 6:30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువులు పైడా శ్రీనివాస్ , విక్రమ్ ముందడ , కిషన్ హాజరై, సుమారు 200 మందికి పైగా పాల్గొన్న సభ్యులకు ప్రత్యేక యోగాభ్యాసనాలు చేయించారు. ఈ సందర్భంగా యోగా ప్రాముఖ్యతను వివరించిన గురువులను క్లబ్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ఇతర కార్పొరేటర్లు హాజరై, యోగా ప్రాముఖ్యతను కొనియాడారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ... ఈ వేడుకను ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసినందుకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ ఎమ్మార్ అధ్యక్షుడు చిట్టిమల సత్యనారాయణ , కోశాధికారి పైడ రవి , క్లబ్ సభ్యులు,నగునూరు సుధాకర్ , వొజ్జల వెంకటేశం , కేశెట్టి నాగరాజు , పెద్ది రఘునాథ్ , కొండూరు ప్రసాద్ గారితో పాటు ఇతర క్లబ్ సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బీజేపీ



ఇల్లందకుంట, జూన్ 21(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారత ప్రధానమంత్రి పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని నాయకులు సూచించారు. "ఒక భూమి – – ఒక ఆరోగ్యం కోసం యోగా" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన అపూర్వమైన వరమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. యోగా ద్వారా శరీర దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అబ్బిడి తిరుపతి రెడ్డి, యోగా గురువు శ్యామ్‌జీ ఉప్పుల రమేష్, ఇంగ్లే ప్రభాకర్, కంకణాల రవీందర్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి, ధార సురేష్, రేణుకుంట్ల కుమార్, ఎండీ షఫీ, రావుల విజయ్ బాబు, చింతల ఐలయ్య, సామ కర్ణాకర్ రెడ్డి, తుపాకుల సతీష్, తిప్పరబోయిన సమ్మయ్య, దేవునూరి లచ్చన్న, జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి, ఒడ్డుల దేవేందర్, రాయమల్లు, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కథనం పత్రికా ప్రచురణకు అనువుగా సిద్ధం చేయబడింది.

# కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధ్వజం,

శంకరపట్నం జూన్ 21 (ప్రజా జ్యోతి) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హెచ్చరించారు. శంకరపట్నం మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా రైతులకు ఆరు సన్న రకాలు బోనస్ అందిస్తామని అనడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు కల్వల ప్రాజెక్ట్ గండి పూడ్చివేతకు నిధులు కేటాయింపు పట్ల ఎమ్మెల్యే దృష్టి సారించాలని లేకపోతే ఆయకట్ట గ్రామాల రైతులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు రుణ మాఫీ పూర్తిగా కాలేదు. రైతుబంధు నిలిపివేశారు. వరి కొను గోళ్లలో జాప్యం చేస్తున్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు అన్నీ మాటలకే పరిమితమయ్యాయి అని విమర్శిం చారు. కేసీఆర్ హయాంలో 24 గంటల కరెంట్, రైతుబంధు, మిషన్ భగీరథ నీరు, దళిత బంధు లాంటి పథకాలు అమలయ్యాయి. కాంగ్రెస్ వచ్చిన తర్వాత అన్నీ గాలికొదిలేశారు. రాబోయే



అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అని జోస్యం చెప్పారుబిఆర్ఎస్ పార్టీ గ్రామగ్రామాన ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతుందని, కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వచ్చి తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆంఎస్ పార్టీ అధ్యక్షులు గంటా మైపాల్ మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి సంజీవరెడ్డి సర్పంచ్లు పూదరి రాజు మహేష్ ఉపసర్పంచ్ సుభాష్ రెడ్డి మాజీ సర్పంచులు మోరే శ్రీనివాస్ వెంకటరమణారెడ్డి వీరస్వామి మోత్కూర్ సమ్మయ్య పాల్గొన్నారు

# "బెస్ట్ పాథాలజిస్ట్"గా డా.వర్షిణి సింధియా చందా




చిగురుమామిడి/జూన్ 21, ప్రజా జ్యోతి. వైద్య రంగంలో విశేష సేవలం దిస్తున్న, కరీంనగర్‌కు చెందిన డా. వర్షిణి సింధియా చందా అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. అంతర్జాతీయ మహిళా ఆరోగ్య సంరక్షణ సంస్థ ఆధ్వర్యంలో, బెంగళూరులో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో, ఆమెకు "బెస్ట్ పాథాలజిస్ట్" జాతీయ పురస్కారం లభించింది. మహిళా విభాగ జాతీయ అధ్యక్షురాలు రాధా చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించడం తన వృత్తి జీవితంలో అత్యంత మరపురాని ఘట్టమని డా. వర్షిణి పేర్కొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రముఖ యోడా డయా గ్నోస్టిక్స్‌లో కన్సల్టెంట్ పాథాలజిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న డా. వర్షిణి, తన విజ్ఞానంతో రోగ నిర్ధారణలో వినూత్న మార్పులు తీసుకొస్తున్నారు. ముఖ్యంగా బోన్ మారో (ఎముక మజ్జ) పరీక్షలు, డెర్మటోపాథాలజీ వంటి క్లిష్టమైన విభాగాల్లో ఆమె ప్రావీణ్యం ప్రశంసనీయం. తన గురువు డా. ఓం ప్రకాష్ పర్యవేక్షణలో ఇప్పటివరకు 300కు పైగా బోన్ మారో ప్రొసీజర్లను ఎటువంటి సంక్లిష్టతలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసి, రోగులకు ఖచ్చితమైన చికిత్స అందేలా కృషి చేశారు. ఈ విజయం తన ఒక్కరిది కాదని, తన ఎదుగుదలలో భాగస్వాములైన వారందరికీ చెందుతుందని ఆమె వినమ్రంగా చెప్పారు. తనను ఉన్నత విద్యావంతురాలిని చేసిన తల్లిదండ్రులకు, వృత్తిపరమైన మెళకువలు నేర్పిన హెచ్ఓడీ డా. వర్ధేంద్ర, తన గైడ్ డా. సురేష్, డా. ఓం ప్రకాష్‌లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచిన కుటుంబ సభ్యులు, సహచరులు, రోగులు, శ్రేయోభిలాషుల ప్రోత్సాహమే తనను ఈ స్థాయికి చేర్చిందని పేర్కొన్నారు. ఈ జాతీయ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో వైద్య రంగంలో మరింత నిబద్ధతతో సేవలందిస్తానని డా. వర్షిణి సింధియా చందా స్ప ష్టం చేశారు. ఆమె సాధించిన ఈ విజయంపై పలువురు ప్రము ఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

## కందికట్కూర్ గ్రామంలో మాజీ మంత్రి పరామర్శ



ఇల్లంతకుంట జూన్ 21(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన దోమటి లక్మన్ గౌడ్ ఆకస్మికంగా మరణించగా ఆదివారం రోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు లక్మణ్ తో తను నేరెళ్ళ ఏం ఎల్ ఏ గా వున్నరోజులు ఇద్దరి మధ్య స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు ఈ కార్యక్రమంలో సుద్దాల దేవయ్య వెంట కందికట్కూర్ తాజా మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్ మాజీ సర్పంచ్ బిగుళ్ళ తిరుపతి మాజీ ఎం పీ టి సి తూటి పరశురామ్ రామచంద్రం నర్సయ్య కనకయ్య రాములు ఎల్లయ్య తదితరులు పాల్గొనారు

# ఈవో రమాదేవిపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

### కులంపేరుతోఅవమానించారంటూమోచీసంఘంఅ ధ్యక్షుడుజాతీయ ఎస్సీ కమిషన్‌కు ముత్యం వినతి



వేములవాడ,జూన్,21:ప్రజాజ్యోతి. వేములవాడశ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమాదేవి సహా పలువురు ఆలయ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మోచీ సంఘం అధ్యక్షుడు కొండెపు ముత్యం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల ప్రకారం.. భీమేశ్వర ఆలయం ఎదురుగా కొబ్బరికాయల దుకాణం నిర్వహిస్తున్న తనను గత నెల రోజులుగా దుకాణం తొలగిం చాలని ఆలయ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. జూన్ 18న రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఈవో రమాదేవి ఆదేశాలతో సుమారు 30 మంది ఆలయ సిబ్బంది తన దుకాణం వద్దకు వచ్చి దౌర్జన్యానికి పాల్ప డ్డారని ఆరోపించారు. ఈ సందర్భంగా తనను కులం పేరుతో దూషించడంతో పాటు అవమానించారని, అనుమతి లేకుండా దుకాణంలోకి ప్రవేశించి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించారని ముత్యం ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈవో రమాదేవి, ఏఈవో శ్రావణ్, సూపరింటెం డెంట్ నాగూరి నరేందర్, రామ్‌కిషన్ రావు, భగవంతరావు, జయంకుమారి, రాజేందర్, భరత్, గంగి శెట్టి సాయి, మరికొంత మంది దేవాలయ సిబ్బంది, పేర్లు తెలియని ఈసీఐఎఫ్ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమో దు చేసి చర్యలు తీసుకోవాలని కోరా రు. ఈ ఘటనపై ఇప్పటికే వేములవాడ పట్టణ సీఐ, సబ్ డివిజన్ ల్ పోలీస్ అధికారి, జిల్లా ఎస్పీలకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన ట్లు తెలిపారు. ఘటన సమయంలో పలువురు ప్రత్యక్ష సాక్షులు ఉన్నారని పేర్కొంటూ, సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్‌ను కోరారు.

# వాహనాలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్

**నిబంధనలు పాటించాలని ఎస్ఐ నరేష్ రెడ్డి సూచన**



**చొప్పదండి, జూన్ 21 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలో ఆదివారం ఎస్ఐ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.నేతన్న కూడలి లో ఆటోలు, ద్విచక్ర వాహనాలు,ఇతర వాహనాలను ఆపి పత్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహన చోదకులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ లు వెంట ఉంచుకోవాలని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించారు.వాహనాలకు నంబర్ ప్లేట్లు సరిగా ఉండాలని, ఆటోలలో ఎక్కువ ప్రయాణికులు,అధిక లోడుతో ప్రయాణించరాదని సూచించారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు. ఈ డ్రైవ్‌లో మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా ను ప్రపంచానికి పరిచయం చేసిన దేశం భారతదేశం



**చొప్పదండి, జూన్ 21 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బీజేపీ మండల రూరల్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చొప్పదండిలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యోగ గురువుగాఆచార్య సత్యనేని శ్రీనివాస్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. యోగ చేయడం వల్ల మనసు అదుపులో ఉంటుందని, ఆలోచనలు స్థిమితం అవుతాయని, ప్రతి ఒక్కరూ యోగాని నిత్య జీవితంలో అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగ వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆరోగ్యంగా ఉండడానికి ఏకైక మార్గం యోగ, శరీరాన్ని మనసును ఆత్మని ఏకం చేసే ఏకైక మార్గం యోగ అని పేర్కొన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము రమేష్, మండల కార్యదర్శి ఐద మారుతి, మాజీ ఎంపిటిసి తోట కొటేష్, దొంతి సారపు సంపత్, గుండె వెంకటేష్, సింగసాని రాములు, నెల్లి అనిల్, చీకట్ల ఆకాష్, సాయి వరుణ్ రెడ్డి , మల్యాల లక్ష్మణ్, బత్తిని సతీష్, సత్తు సంజీవ్, సిరిపురం శ్రీనివాస్ ,రాపల్లి శ్రీనివాస్, దిశాంత్ రెడ్డి, ఉమేష్, గుంట ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీర్వాణి విద్యాలయంలో యోగా దినోత్సవం వేడుకలు

**చొప్పదండి, జూన్ 21 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకు న్నారు. జరుపుకోవడం జరిగింది. కార్యక్రమం పాఠశాల యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులు యోగాసనాలలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేడు యోగా అనేది ప్రపంచ ప్రజలందరికీ ఆరోగ్యకరమైన జీవన విధానం గా మారిందని ,యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు ఇది మన శరీరం మనసు ఆత్మను సమతుల్యంగా ఉంచే విధానం అని అన్నారు.ప్రతిరోజు యోగా చేయడం వల్ల శరీరం దృఢంగా మారుతుందని,మనసు ప్రశాంతంగా ఉంటుందని,ఏకాగ్రత పెరుగుతుందని చెప్పారు. నేటి వేగవంతమైన జీవితంలో ఆరోగ్య సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయయని,అలాంటి పరిస్థితుల్లో యోగా ఆరోగ్యాన్ని కాపాడే ఉత్తమమైన మార్గమని, ప్రతి ఒక్కరు యోగాను అలవాటు



చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పేర్కొన్నారు.విద్యార్థులకు యోగ చాలా ఉపయోగకరమని, ఇది జ్ఞాపక శక్తిని మెరుగుపరిచి చదువులో మంచి ఫలితాలు సాధించడానికి సహాయపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. కిరణ్ కుమార్, పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ భద్రత నడుమ నీట్ పరీక్షలు పూర్తి

- 7 కేంద్రాల్లో సజావుగా నీట్ పరీక్షలు
- పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం.జూన్ 21,ప్రజాజ్యోతి:** భారీ భద్రత నడుమ నీట్ పరీక్షలు 7 పరీక్ష కేంద్రాల్లో పూర్తి అయినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పోలీసు కమిషనరేట్ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు నగరంలోని 7 పరీక్షా కేంద్రాల్లో సుమారు 3 వేల మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్‌ను అమలు చేసినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలను మోహరించి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు,కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం పహారా నిర్వహిస్తూ పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే విద్యార్థులను రెండు అంచెల్లో తనిఖీ చేశామని.మొదట స్థానిక పోలీసులు అనంతరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రతినిధులు ఫ్రిస్కింగ్ నిర్వహించారని తెలిపారు,ప్రతి విద్యార్థికి బయోమెట్రిక్ ధ్రువీకరణ అనంతరమే కేంద్రంలోకి అనుమతి కల్పించారు.పరీక్షా హాళ్లలో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయగా,ఎలాంటి ఎలక్ట్రానిక్ మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ఫిన్ జామర్లను అమర్చారు.పరీక్షల నిర్వహణను పోలీసు ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.పరీక్ష ముగిసిన అనంతరం పరీక్షా పత్రాలను కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య హైదరాబాద్‌కు తరలించనున్నట్లు సీపీ తెలిపారు.

# గ్రామ శాఖ అధ్యక్షుడికి వడ్ల కొనుగోలు అవినీతిలో ఎటువంటి సంబంధం లేదు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 21 (ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి సంబంధించిన ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రం లో జరిగినటువంటి అవినీతికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట శ్రీనివాస్ కు ఎలాంటి సంబంధం లేదని .దీనిని పూర్తిగా ఖండిస్తున్నాం. ఇది పూర్తిగా అవాస్తవం కావాలనే కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం మానుకోవాలని కథనం రాసిన నమస్తే తెలంగాణ పత్రిక పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బోయిన దేవరాజు మరియు కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు మానక సత్యం మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుంట శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా మరియు జిల్లా నాయకులు పాల్గొని తీవ్రంగా ఖండించారు. వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ గారిపై మరియు




ఆయన అనుచరులపై వస్తున్న కథనాలు పూర్తిగా వాస్తవం దీన్ని పూర్తిగా ఖండిస్తూ చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంతర్గత శక్తిని మేల్కొల్పే అమూల్య సాధనం యోగ:జిల్లా ఎస్పీ

**– అంతర్గత శక్తిని మేల్కొల్పి మానవ చైతన్యాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్లే సాధనం యోగ అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**






**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 21 (ప్రజాజ్యోతి )** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించిన యోగ దినోత్సవ వేడుకలలో జిల్లా ఎస్పీ పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానమని అన్నారు.భారతీయతత్వం ప్రతిపాదిస్తున్న సార్వత్రిక విలువల్లాగే యోగా కూడా విశ్వవ్యాప్త భావనను, ప్రాపంచిక ధృక్పథాన్ని బోధిస్తుందన్నారు.వివిధ దేశాల్లోనీ ప్రజలు యోగాలోని శక్తిని, ప్రాముఖ్యతను రోగనిరోధక సామర్థ్యాన్ని గుర్తించి యోగాను వినియోగంలోకి తీసుకొచ్చాయని అన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించలన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని అధికారులు,సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్ధవంతంగా సేవాలందించగలమన్నారు.నిత్య జీవితంలో యోగను భాగం చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చని తెలిపారు.ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు యోగాభ్యాసానికి దైనందిన జీవితంలో కొంత సమయం కేటాయించాలని సూచించారు. అనంతరం యోగ గురువు గారిని వారి శిష్యులను జిల్లా ఎస్పీ గారు అభినందించి మెమోంటోస్ అందజేశారు. ఈకార్యక్రమం లోఅదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, వెంకటే శ్వర్లు,సి.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు,మొగిలి, నటేష్ ,మధు కర్,ఆర్.ఐ లు మధుకర్, సురేష్, రమేష్,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, ఉపేందర్ ఛారరి, రంజిత్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రావణ్ యాదవ్,శ్రీనివాస్, సాయి కిరణ్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**– 12 మంది అరెస్ట్.. రూ. 37 వేల నగదు,**

**– 12 మొబైల్ ఫోన్లు స్వాధీనం**



**కరీంనగర్ క్రైం,జూన్ 21,ప్రజాజ్యోతి:** నగరంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాపువాడలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం మెరుపు దాడి చేశారు,ఈ దాడిలో 12 మంది జూదరులను అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి రూ.37,670 నగదు,12 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.టాస్క్‌ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం కాపువాడలోని ఓ ప్రైవేట్ ఇంట్లో డబ్బులు పణంగా పెట్టి త్రీ కార్డ్స్ పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు.అక్కడ జూదం ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకున్నారు.అలాగే నిందితులకు చెందిన ఒక రెనాల్ట్ కారు, మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.అరెస్టు చేసిన నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, మొబైల్ ఫోన్లు, వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు.నగరంలో పేకాట,జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

# అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యతే మార్గం

**- 41 వ వార్డు కౌన్సిలర్ గుండరపు సాయి కిరణ్.**



**జగిత్యాల,జూన్ 21, ప్రజాజ్యోతి.** జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ విగ్రహానికి 41వ వార్డు కౌన్సిలర్ గుండారపు సాయికిరణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధ నకు ఐక్యతే మార్గం అని,దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని పేర్కొ న్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం అందేలా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పోషించిన పాత్ర చారిత్రాత్మకమని తెలిపారు.సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందాలని, బహుజనులు రాజ్యాంగంపై అవగా హన పెంపొందించుకుని సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.అనంతరం డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్య, చైతన్యం, సామాజిక ఐక్యత అవసరమని, యువత ఆయన బాటలో నడిచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వేల్పుల స్వామి, సభ్యులు కొత్తకొండ బాలయ్య, మట్టిపూలు పత్రిక సంపాదకులు తక్కళ్ళ దేవయ్య, తెలంగాణ శక్తి ఎడిటర్ ఆనంతుల కాంతారావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మేనేని రవీందర్ రావు, భారతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ గొడిసెల అశోక్ రాజు, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పులి వేషాలకు అనుమతి తప్పనిసరి

**నిబంధనలు ఉల్లంఘిస్తే కేసు నమోదు ఎస్సై నరేష్**




**కొడిమ్యాల,జూన్ 21,(ప్రజాజ్యోతి):**మండలంలోని పలు గ్రామాలు,పట్టణాల్లో నిర్వహించే ఉత్సవాలు, జాతరలు, శోభాయాత్రలు, ఇతర ప్రజా కార్యక్రమాల్లో పెద్ద పులుల వేషాలు వేయాలనుకునే నిర్వాహకులు సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి ముందస్తు అనుమతి పొందాలని ఎస్సై నరేష్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసుల అనుమతి లేకుండా పులి వేషాలతో ఊరేగింపులు నిర్వహించడం లేదా ప్రజా కార్యక్రమాల్లో పాల్గొనడం చట్టవిరుద్ధమని తెలిపారు. అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మేకలు, గొర్రెలు, ఇతర పశువుల ఒను అక్రమంగా గావ్ పట్టడం, వేధించడం వంటి చర్యలు కూడా చట్టవిరుద్ధమేనని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై జంతు సంక్షేమ చట్టాలతో పాటు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.శాంతిభద్రతల దృష్ట్యా ఈ నిబంధనను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై కోరారు.

## వాన దేవుడా వర్షాలు బాగా పడాలి పంటలు సమృద్ధిగా పండాలి కప్పతల్లి ఆటలో మహిళసంఘ సభ్యులు



**గొల్లపెల్లి జూన్ 21 (ప్రజాజ్యోతి)** గొల్లపెల్లి మండలం వెంగాళాపూర్ గ్రామం లో మహిళ సంఘాల సభ్యులు వార్డు మెంబర్లు కలిసి కప్పతల్లి అట ఆడారు వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల పంటలు బాగా పండాలని కోరుతూ గ్రామ మహిళలు సంప్రదాయ బద్ధంగా కప్పతల్లి ఆట నిర్వహించారు గ్రామ వీధుల్లో కప్పను అలంకరించి ఊరేగిస్తూ వానదేవుడిని ప్రార్థించారు ఈ సందర్భంగా మహిళలు వాన దేవుడా వర్షాలు బాగా పడాలి పంటలు సమృద్ధిగా పండాలి రైతులు సంతోషంగా ఉండాలి అంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు ప్రస్తుతం వర్షాలు ఆలస్యమవడంతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు గ్రామ రైతులు మాట్లాడుతూ కప్పతల్లి ఆట అనేది పూర్వకాలం నుంచి వస్తున్న సంప్రదాయమని వర్షాలు కురవాలని ప్రజలు విశ్వసిస్తూ ఈ ఆచారాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బొంకంటి అంజవ్వ బుపెల్లి పెద్దమ్మి గాధం ఇంద్రవ్వ బంధ నర్సవ్వ తరాళ్ల దేవపాలా మరియు గ్రామ మహిళలు ప్రజలు పాల్గొన్నారు

## పిడుగుపాటుతో పాడి గేదె మృతి,



**ఎండపల్లి,జూన్ 21,ప్రజా జ్యోతి** మండలంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి మండల పరిధిలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన రైతు మాచర్ల కుమార్ కు చెందిన పాడి గేదె మృతి చెందింది.గేదె మృతితో సుమారుగా 1,20,000 రూపాయలు నష్టం వాటిల్లి ందని, బాదిత రైతు తెలిపారు,ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు,

# కరీంనగర్‌లో ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సు దగ్ధం

- కాలిన వాసనతో అప్రమత్తమైన డ్రైవర్
- భారీ ప్రమాదం నుంచి ప్రయాణికుల రక్షణ
- ఎలక్ట్రిక్ బస్సులు సురక్షితమేనా?
- భద్రతా ప్రమాణాలపై చర్చ





**కరీంనగర్ క్రైం,జూన్ 21,ప్రజాజ్యోతి:** కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన ఘటన ఆదివారం ఉదయం తిమ్మాపూర్ మండలం అలుగునూరు వద్ద చోటుచే సుకుంది.అయితే డ్రైవర్ అప్రమత్తతతో వ్యవహరించడంతో బస్సులో ఉన్న సుమారు 41 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. కరీంనగర్ 2 డిపోకు చెందిన ఎలక్ట్రానిక్ బస్సు ఆదివారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో కరీంనగర్ బస్టాండ్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఎలక్ట్రిక్ బస్సు అలుగునూరు సమీపానికి చేరుకున్న సమయంలో ప్రయాణికులకు కాలిన వాసన రావడం ప్రారంభమైంది.దీనిని గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డు పక్కకు నిలిపి, ప్రయాణికులందరినీ అత్యవసరంగా కిందకు దించాడ ు.ప్రయాణికులు దిగిన కొద్ది సేపటికే బస్సు కింది భాగం నుంచి పొగలు రావడం మొదలై,అనంతరం భారీ మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతైంది.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు డ్రైవర్ తెలిపారు. అందరూ సురక్షితంగా బయటపడటంతో ఆర్టీసీ అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

**ఎలక్ట్రిక్ బస్సులు సురక్షితమేనా?**

ఈ ఘటనతో ఎలక్ట్రిక్ బస్సుల భద్రతపై మళ్లీ చర్చ మొదలైంది.అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇలాంటి ఘటనలు అరుదుగా జరుగుతాయని,ఎలక్ట్రిక్ వాహనాలు సాధారణంగా కఠిన భద్రతా ప్రమాణాలతోనే తయారవుతాయని చెబుతున్నారు .బ్యాటరీల్లో సాంకేతిక లోపాలు,విద్యుత్ వ్యవస్థలో షార్ట్ సర్క్యూట్,నిర్వహణలో నిర్లక్ష్యం లేదా యాంత్రిక సమస్యల వల్ల అప్పుడప్పుడు మంటలు చెలరేగే అవకాశం ఉన్నప్పటికీ,వాటి ఆధారంగా మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల భద్రతను ప్రశ్నించడం సరైంది కాదని నిపుణులు పేర్కొంటున్నారు.అయితే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు బస్సుల బ్యాటరీ వ్యవస్థలు,వైరింగ్, అగ్ని మాపక భద్రతా పరికరాలను తరచూ తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. కరీంనగర్ ఘటనలో డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ఇది భద్రతా ప్రమాణాల అమలుకు ఒక హెచ్చరికగా భావించాలని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

**బస్సులో ఏదో కాలిన వాసన వచ్చినట్లు గుర్తించాను....**
**డ్రైవర్ గోవింద్ ప్రశాంత్**



కరీంనగర్ బస్టాండ్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన తర్వాత సుమారు 15 నిమిషాలకే బస్సులో ఏదో కాలిన వాసన వచ్చినట్లు గుర్తించాను.అదే సమయంలో కొంతమంది ప్రయాణికులు కూడా వాసన గురించి చెప్పారు. వెంటనే అప్రమత్తమై బస్సును అలుగ ునూరు వద్ద రోడ్డు పక్కకు నిలిపి,అందరినీ కిందికి దించాను .ప్రయాణికులు దిగిన కొద్దిసేపటికే బస్సు కింది భాగం నుంచి పొగలు రావడం ప్రారంభమైంది. వెంటనే అధికారులకు సమా చారం ఇచ్చా,కొద్ది నిమిషాల్లోనే మంటలు భారీగా వ్యాపిం చాయి. అయితే ప్రయాణికులందరినీ ముందుగానే కిందికి దించడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.బస్సులో మొత్తం సుమారు 41 మంది ప్రయాణికులు ఉన్నారు.వారి భద్రతే మొదటి ప్రాధాన్యతగా భావించి వెంటనే చర్యలు తీసుకున్నా,అందరూ సురక్షితంగా బయటపడటం సంతోషంగా ఉంది.

## కాంగ్రెస్ సంక్షేమ పాలనకు ఆకర్షితులై 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

**రాయికల్, జూన్ 21 (ప్రజా జ్యోతి)**రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘంలో బీఆర్ఎస్ నాయకుడు పడిగెల నరసింహ, బీజేపీ నాయకుడు కొత్తపల్లి అరవింద్ తమ అనుచరులతో కలిసి మొత్తం 40 మంది కాంగ్రెస్ పార్టీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమానంగా అమలవుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు అండగా నిలవాలని కోరారు.జగిత్యాల జిల్లా కేంద్రం విద్య, వైద్య రంగాలకు హబ్‌గా మారుతోందని, రూ.235 కోట్ల వ్యయంతో నూతన ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతోందని, మెడికల్ కళాశాల పనులు శరవేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. బీద, మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రెండు ఎకరాల లోపు భూమి కలిగిన 90 శాతం సన్నకారు రైతులకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలిపారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, నాయకులు నిత్యం



ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, మాజీ వైస్ చైర్మన్ రమాదేవి, కోల శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ గంగాధర్, మహేందర్ గౌడ్, రాయికల్ పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.